GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 18 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 18-09-2024 | పేజీలు : 3

ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా

టి మీడియా,సెప్టెంబర్, 17,ఢిల్లీ :ముఖ్యమంత్రి పదవికి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఇవాళ సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఆప్ శాసనసభా పక్ష నేతగా మంత్రి అతిశీని ఎన్నుకున్నట్లు ఎల్జీకి కేజ్రీ తెలిపారు.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత ఆదివారం ఆప్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. మరో రెండు రోజుల్లో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలోనే ఇవాళ సీఎం కేజ్రీవాల్ నివాసంలో శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశీని కేజ్రీ ప్రతిపాదించారు. కేజ్రీ ప్రతిపాదనకు పార్టీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారు. దీంతో ఆమె శాసనసభాపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. వారం రోజుల్లో అతిశీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. అప్పటి వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ కొనసాగనున్నారు.

నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష

ప్రజా పాలన దినోత్సవం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

టి మీడియా,సెప్టెంబర్ 17,హైదరాబాద్ బ్యూరో :
తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లోతైన ఆలోచన చేసి ఈ శుభ దినానికి ప్రజా కోణాన్ని జోడిస్తూ "ప్రజా పాలన దినోత్సవం" గా జరపాలని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంగారు జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజా పాలన దినోత్సవం.. ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష. వారి ఆలోచన. నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి. ఈ నిర్ణయాన్ని ఎవరైనా తప్పుపడితే వారిది స్వార్థ ప్రయోజనమే అవుతుంది తప్ప ప్రజాహితం కాబోదు" అని అన్నారు.తెలంగాణ భౌగోళిక స్వరూపం బిగించిన పిడికిలి మాదిరిగా ఉంటుంది. ఆ పిడికిలి పోరాటానికి సంకేతం. తెలంగాణలో అన్ని జాతులు, కులాలు, మతాలు కలిసికట్టుగా ఉంటాయన్న సందేశం అందులో ఇమిడి ఉంది. ఈ ఐక్యతను, ఈ సమైక్యతను దెబ్బతీసే విధంగా సెప్టెంబర్ 17 ను కొందరు వివాదాస్పదం చేయడం మంచిది కాదు" అని ముఖ్యమంత్రిగారు హితవు పలికారు.జయ జయహే తెలంగాణ%%% గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా, సంక్షిప్త నామాన్ని టీజీగా మార్చడం, సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ, గద్దర్ పేరిట అవార్డులు, మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును ఖరారు చేయడం వంటి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి చేపట్టిన అనేక చర్యలను ఈ సందర్భంగా సీఎంగారు గుర్తుచేశారుఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా పాలన ఉంటుంది. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు. వారి ఆలోచనలే మా ఆచరణ. వారి ఆకాంక్షలే. మా కార్యాచరణ" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఢిల్లీకి మూడో మహిళా

సీఎంగా అతిషి

- -కేజ్రీవాల్ ప్రతిపాదనకు ఎమ్మెల్యేలు మద్దతు
- -ప్రాథమిక విద్య ఢిల్లీలోనే

టీ మీడియా,సెప్టెంబర్, 17, ఢిల్లీ :కొత్త ముఖ్యమంత్రిగా అతిషి బాధ్యతలు చేపట్టనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో జరిగిన శాసనసభా పక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సీఎంగా అతిషి పేరును కేజ్రీవాల్ ప్రతిపాదించారు. ప్రతిపాదనకు ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. రాజీనామా చేయనున్నట్లు కేజ్రీవాల్ ప్రకటించిన అనంతరం సీఎం రేసులో ఎక్కువగా అతిషి పేరు వినిపించింది. ఊహించినట్లుగానే ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అతిషి వైపే మొగ్గు చూపారు. అతిషి పంజాబీ కుటుంబానికి చెందిన వారు. ప్రాథమిక విద్య ఢిల్లీలోనే పూర్తి చేసింది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఢిల్లీలో ఇప్పటి వరకు ఏడుగురు సీఎంలుగా పని చేశారు. ఇందులో ఇద్దరు మహిళలు సీఎం పీఠాన్ని అధిష్టించారు.

ఢిల్లీ ఎనిమిదో సీఎంగా..

ఢిల్లీకి అతిషి ఎనిమిదో సీఎం కావడం విశేషం. మూడో మహిళా సీఎంగా నిలిచారు. ఇంతకు ముందు బీజేపీ నుంచి సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ నుంచి షీలా దీక్షిత్ ఢిల్లీ ముఖ్యమంత్రులుగా పని చేశారు. షీలా దీక్షిత్ ఎక్కువ కాలం సీఎంగా పని చేశారు. బీజేపీ దివంగత నాయకురాలు సుష్మా స్వరాజ్ 1998 అక్టోబర్ 12 నుంచి.. అదే సంవత్సరం డిసెంబర్ 3 వరకు అంటే దాదాపు 52 రోజుల పాటు సీఎంగా పని చేశారు. షీలా దీక్షిత్ 1992 డిసెంబర్ 3 నుంచి 2023 డిసెంబర్ 28 వరకు 15 సంవత్సరాల 25 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఇక అతిషి కొత్తగా సీఎంగా నియామకమయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో బెయిల్‌పై కేజ్రీవాల్ విడుదలైన విషయం తెలిసిందే. అయితే, అధికారిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, దస్త్రాలపై సంతకాలు చేయొద్దంటూ సుప్రీంకోర్టు పలు ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో ఆయన రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలోనే అతిషి ఢిల్లీ సీఎంగా ఎన్నికయ్యారు. అతిషి గత అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు.

అతిషి పాఠశాల విద్య..

అతిషి 8 జూన్ 1981న ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయ్ కుమార్ సింగ్, త్రిప్తా వాహీ దంపతులకు జన్మించారు. అతిషి తన పాఠశాల విద్యను న్యూఢిల్లీలోని స్ప్రింగ్‌డేల్ పాఠశాలలో పూర్తి చేసింది. అతిషి సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో చదివారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చెవెనింగ్ స్కాలర్‌షిప్‌పై మాస్టర్స్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. ఆ తర్వాత ఆక్స్‌ఫర్డ్ నుంచి ఎడ్యుకేషనల్ రీసెర్చ్‌లో రోడ్స్ స్కాలర్ లభించింది. అతిషి మధ్యప్రదేశ్‌లోని ఒక చిన్న గ్రామంలో ఏడు సంవత్సరాలు గడిపారు. అక్కడ ఆమె సేంద్రీయ వ్యవసాయం, ప్రగతిశీల విద్యా వ్యవస్థపై.. లాభాపేక్ష లేని సంస్థలతో కూడా పని చేసింది. అక్కడ ఆమె తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పలువురు నేతలను కలిశారు. అతిషి ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. ఆమె పార్టీతో పాటు ఢిల్లీ ప్రభుత్వంలో అనేక బాధ్యతలు నిర్వర్తించారు.

అతిషి ఎవరు..?

ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి తనదైన ముద్రవేశారు. ఆ పార్టీ ప్రభుత్వంలో విద్యారంగం అగ్రస్థానానికి ప్రముఖ స్థానం ఉన్నది. విద్యారంగం సాధించిన విజయాల్లో క్రెడిట్ అతిషికే దక్కుతుంది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మేనిఫెస్టోను రూపొందించడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆమె ఆప్ అధికార ప్రతినిధిగా నియమించారు. 2019లో తూర్పు ఢిల్లీ లోక్‌సభ నుంచి పోటీ చేశారు. అయితే, ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ చేతిలో 4.77లక్షల ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో కల్కాజీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. 2023లో తొలిసారిగా కేజ్రీవాల్ సర్కారులో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. విద్యాశాఖ మంత్రిగా పని చేసిన మనీష్ సిసోడియాకు ఆమె ఎంతగానే సహకారం అందించారు. ఆయనకు సలహాదారుగా ఉంటూ పలు వ్యూహాలను రూపొందించారు. 20058లో ఆమెను ఆ పోస్టును తొలగించారు. ఆప్ పార్టీలో ఆమె కీలక నాయకురాలు. ఆమె గతంలో ఉపాధ్యాయురాలిగా సేవలందించిన ఆమె.. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుచడంలో ముఖ్య భూమిక పోషించారు. అలాగే, ఆమె ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. 2020లో అతిషి మొదటిసారిగా కల్కాజీ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 11,393 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి ధరమ్‌వీర్ సింగ్‌పై విజయం సాధించారు.

దళితబంధుతో ఆర్థికాభివృద్ధి చెందాలి

- 15 కోట్ల 54 లక్షల విలువ గల మంజూరు పత్రాలు
- ఈ సంవత్సరం నుంచే 12 వేలు ఆర్థిక సహాయం
- ఉప ముఖ్యమంత్రి, ఆ భట్టి విక్రమార్క మల్లు

టి మీడియా, సెప్టెంబర్ 17 ,మధిర :
దళితబంధు పథకాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచించారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వంకాయలపాటి రామయ్య ఫంక్షన్ హాల్ లో చింతకాని మండల దళితబంధు లబ్ధిదారుల మిగులు నిధుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, లబ్ధిదారులకి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేసే భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన నేపథ్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన దినోత్సవాన్ని వ్యతిరేకించిన వారు రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకించినట్టే అవుతుందని తెలిపారు. చింతకాని మండలంలోని దళిత కుటుంబాలన్నింటికి దళిత బంధు పథకం మంజూరులో భాగంగా, 3,462 కుటుంబాలు ఎంపిక చేయడం జరిగిందని, మొదటి, రెండవ విడతలో సంపూర్ణంగా దళిత బంధు సాయం అందని 847 కుటుంబాలకు ప్రత్యేక అధికారుల ద్వారా సర్వే చేయించి మంగళవారం 15 కోట్ల 54 లక్షల 32 వేల 629 రూపాయల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, దళిత బంధు యూనిట్స్ ను లబ్ధిదారుల నుంచి కొనడానికి వీలులేదని, బెదిరించి తీసుకువెళ్లడం నేరమని, లబ్ధిదారులను బెదిరించి తీసుకువెళ్లిన యూనిట్స్ ను తిరిగి తీసుకువచ్చి అప్పగించాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే అధికారులను ఆదేశించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాలను వారు పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియ ముగిసే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. నిమజ్జన ప్రదేశాల్లో అమర్చిన క్రేన్స్ వద్ద పరిస్థితులను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బందితో మాట్లాడారు. మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకునేలా సిబ్బందికి మూడు షిఫ్టుల్లో విధులు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం కోసం వచ్చిన భక్తులను పలకరించారు. అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యమంత్రి గారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులతో పాటు జీఎహెచ్ఎంసీ మేయర్, కమిషనర్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సి, ఎస్టీ లకు రూ. 6 లక్షల ఆర్థిక సహాయం అందించబోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడానికి పెనుభారమైన ఆనాటి పాలన పరిస్థితులను సరిచేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఒకటవ తేదీన ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని, గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన ఆసుపత్రి మందుల బిల్లులు, కల్యాణ లక్ష్మి, మధ్యాహ్న భోజనం, కార్మికుల గౌరవ వేతనం, హాస్టల్ మెస్ బిల్లుల బకాయిలను ప్రజా ప్రభుత్వం క్లియర్ చేసిందని అన్నారు.గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడంతో పాటు కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి సోలార్ రూఫ్ టాప్ ద్వారా సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, దీని ద్వారా ఉత్పత్తైన విద్యుత్తులో గృహ యజమాని వినియోగానికి పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేసి డబ్బులను అందజేస్తుందని అన్నారురైతులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సోలార్ వ్యవసాయ పంపుసెట్లు తీసుకొస్తున్నామని, సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ద్వారా మిగిలిన కరెంటును ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అదనపు ఆదాయం కల్పిస్తుందని అన్నారు. మధిర నియోజకవర్గం సిరిపురం గ్రామాన్ని సోలార్ వ్యవసాయ పంపు సెట్ల ఏర్పాటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ గ్రామంలోని ప్రతి రైతుకు పూర్తి ప్రభుత్వ ఖర్చుతో సోలార్ వ్యవసాయ పంపు సెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలలో భాగంగా ఈ సంవత్సరం భూమిలేని నిరుపేదలకు నేరుగా వారి ఖాతాల్లో 12 వేల రూపాయలు జమ చేస్తామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములు చేసే విధంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని, మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఈ ప్లాంట్లు ఉత్పత్తి చేసే సోలార్ విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేసి మహిళలకు ఆదాయం సమకూరుస్తుందని అన్నారు. సేంద్రియ వ్యవసాయ సాగును ప్రోత్సహించడంలో భాగంగా చింతకాని మండలానికి పెద్దపీట వేస్తామని, సేంద్రీయ వ్యవసాయ సాగు ద్వారా చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించి కొనుగోలు వ్యవస్థను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. శాసనసభ్యుడుగా తనను గెలిపించిన మధిర నియోజకవర్గం ప్రజలు తలెత్తుకునే విధంగా రాష్ట్రంలో పాలన అందించడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం ప్రతిక్షణం పని చేస్తానని. సంపద సృష్టించి, సృష్టించిన సంపద ప్రజలకు అందించడం కోసమే మీ శాసనసభ్యుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేస్తాడని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చింతకాని మండలంలో సాచురేషన్ మోడ్ లో దళితబంధు పథకం అమలుచేశామన్నారు. అనుభవం ఉన్న యూనిట్ల వైపే లబ్దిదారులు వెళ్లాలని, పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. దళితబంధు యూనిట్లు కొనడం, అమ్మడం నేరమని, ఇట్టిదానిపై కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా అధికారులు/గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం

- -సీఎం రేవంత్ రెడ్డి
- -క్షేత్ర స్థాయి లో పర్యటన

టి మీడియా, సెప్టెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో : గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్విఘ్నంగా సాగేలా చూడాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి

ముగిసిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

-భారీగా తరలివచ్చిన భక్తులు

టీ మీడియా,సెప్టెంబర్, 17, హైదరాబాద్: ఖైరతాబాద్ గణేషుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో

మిగతా 3లో..

జాతీయ జెండా ఎగురవేసిన అడిషనల్ ఎస్పీ

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

ప్రజా పాలన దినోత్సవం 2024 సందర్భంగా జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఈ సంధ్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పాలన గౌరవానికి సంబంధించిన వేడుకగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 17న జరుపుతారు. ఈ రోజు 1948లో తెలంగాణ ప్రాంతం హైదరాబాదు సంస్థానాన్ని స్వతంత్ర భారతదేశంలో కలిపిన సందర్భంగా గుర్తుగా జరుపుకుంటారు అని అన్నారు. అదేవిధంగా రాచరిక పాలన,దొరల దాష్టీకం అంతమైన సందర్భం భారతావనిలో విలీనంతో మొదలైన ప్రజాస్వామిక ప్రస్థానం ప్రజాపాలనలో జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం ప్రజలందరికీ, వనపర్తి జిల్లా పోలీసు సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సిసి ఎస్సిఐ రవి పాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, కొత్తకోట సిఐ శ్రీరాం బాబు, ఎస్ఐ శివ కుమార్, అంజద్ ఎస్సై, పానగల్ ఎస్సై శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఏచూరికి సంతాపం

టీ మీడియా, సెప్టెంబర్ 17, కడప:

సీతారం ఏచూరి కు మంగళవారం ఏపీఎండీసీ అవుట్ సోర్సింగ్ %డ%ట్రైనీ కార్మిక పోరాట కమిటీ జేఏసీ యూనియన్స్ ఆధ్వర్యంలో ఏపీఎండీసీ సంస్థ నందు ఆయన మృతికి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .మొట్ట మొదటగా కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి మృతికి కార్మికులు నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి,కార్యక్రమాన్ని కొనసాగించారు .ఈ కార్యక్రమం లో సీఐటీయూ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,సిహెచ్ చంద్రశేఖర్, పోరాట కమిటీ జేఏసీ కన్వీనర్ రేకులకుంట వెంకటేష్ మాట్లాడుతూ ,మార్క్ స్ట్ యోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు,శ్రామిక వర్గానికి,ఈ దేశ ప్రజలకు బడుగు, బలహీన వర్గాలకు తీరనిలోటని అన్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా విచ్చేసిన సందర్భంలో ,కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని బహిరంగ సభకు కూడా హాజరు అయ్యారని, విభజన చట్టం హామీల్లో, ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేసారని ,ఆ సమయంలో ఆయన ఎంపిగా ఉన్నారని గుర్తు చేసారు. కార్మిక-కర్షక పోరాటాల మార్గదర్శి అని సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై రాజీ లేని యుద్ధం,చేసిన పోరాట యోధుడని అన్నారు. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల సమన్వయ రథ సారథిగా సీతారాం ఏచూరి దేశ ప్రజానీకానికి చేసిన కృషి అమోఘమైనదని, విద్యార్థి దశ నుండి ఐదు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలకు ఊపిరి పోసిన ఆయన మరణం కష్టజీవులకు నష్టమని అన్నారు. ఎన్నో గడ్డు పరిస్థితులను అధిగమించి, అనేక త్యాగాలతో, జైలు జీవితానికి కూడా సిద్ధపడి, పోరాట జెండాను ఎగుర వేసిన ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీవ్ర బాధను, దిగ్భ్రాంతిని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేసారు. పదవుల చుట్టూ పరిభ్రమిస్తూ, అధికారమే పరమావధిగా మెడలోని కండువాలను మార్చేసే నేటి రాజకీయాలు కాలంలో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడుతూ, సమసమాజం కోసం పరితపిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలబడ్డారని తెలిపారు. 12వ తరగతిలో సిబిఎస్ఇ సిలబస్ లో ఆలిండియా టాపర్ గా యూనివర్సిటీలో ఎ ప్లస్ విద్యార్థిగా గోల్డ్ మెడల్ సాధించారని, 8 బాషలలో మాట్లాడుతారని,తెలుగు నేల నుండి ఉద్భవించి దేశ రాజకీయాలలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఢిల్లీలో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ విద్యార్థి నాయకుడిగా, ఎస్.ఎఫ్.ఐ అఖిల భారత అధ్యక్షులుగా, 32 ఏళ్ల వయసులోనే సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలిట్ బ్యూరో సభ్యులుగా, ఉత్తమ పార్లమెంటు సభ్యునిగా, రచయితగా, సిపిఎం ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా ఆయన ఎంతో సేవ చేసారని, ఎంతోమంది వామపక్ష,ప్రజాతంత్ర నాయకులను తయారు చేసారని, ఇతర దేశాల వామపక్ష నాయకులు ఏచూరి గారి సలహాలు తీసుకునేవారని తెలిపారు. నేపాల్ సంక్షోభంలో, కమ్యూనిస్టు పార్టీ ప్రచండాను, దేశ అధ్యక్షుడిని, చేయడంలో కీలకపాత్ర వహించారు అన్నారు. అదేవిధంగా పార్లమెంటులో ఆయన చేసిన ఒక్కో ప్రసంగం ఒక్కో వ్యాసమని ఇంతటి గొప్ప వారు మన మధ్య నుండి దూరం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోనూ, ఇండియా కూటం కూటమిలోనూ కీలక పాత్ర పోషించారు అన్నారు, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, గిరిజన చట్టం , తీసుకురావడంలో కృషి చేశారన్నారు. బెంగాల్, కేరళ ,త్రిపుర, సిపిఎం, పరిపాలన రాష్ట్రంలో, వామపక్ష ప్రజాస్వామ్య అజెండా అమలు చేశారన్నారు.దేశ వ్యాప్త కార్మిక ఉద్యమాలు, రైతు ఉద్యమాలకు సంఘీభావం, నాయకత్వం వహించారన్నారు. అమెరికా సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా, పని చేశారన్నారు. రష్యాలో సోషలిజం కూలినప్పుడు, భారతదేశంలో ఎర్రజెండా నిలబెట్టిన వారిలో ఒకరన్నారు. కమ్యూనిస్టు దిగ్గజాలు, తొమ్మిది మంది నవరత్నాలలో, కలిసే పని చేసిన అనుభవం ఉందన్నారు. సీతారాం ఏచూరి నుండి ఎంతో నేర్చుకోవాలని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలు కోసం, సోషలిజం కోసం సమసమాజం కోసం, కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీఎంసీ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ బండారు భాస్కర్, ఎంప్లాయిస్ %డ% వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుప్పాల సుబ్రహ్మణ్యం, త్రివేణి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ ముత్యాల శ్రీనివాసులు, పోరాట కమిటీ జేఏసీ నాయకులు, వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎంప్లాయిస్ %డ%వర్కర్స్ యూనియన్ నాయకులు, పోరాట యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

జిల్లా ఎస్పీకి పితృవియోగం

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :



వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ తండ్రి రావుల నిరంజనాచారి వయసు 84 సం. మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు మరణించడం జరగటంతో రావుల కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. రావుల నిరంజనాచారి 1941 లో జన్మించి 17వ సంవత్సరాల వయసులో సహకార శాఖలో ఉద్యోగం పొందారు. జగిత్యాల, ఆదిలాబాద్, మంచిర్యాల్ ప్రాంతాలలో డిప్యూటీ రిజిస్ట్రార్ గా డిఆర్డిఏలో పరిపాలనాధికారిగా 41 సంవత్సరాలు సేవలందించి రిటైర్ అయ్యారు. 11సార్లు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకొన్నారు.రావుల నిరంజనాచారి కి ముగ్గురు సంతానం మొదటగా రావుల శశిధర్ జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ , రెండవ సంతానం మంజుల, మూడవ సంతానము రావుల గిరిధర్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వనపర్తి రావుల నిరంజనచారి అద్వైత సిద్ధాంతకర్త. వారి మృతి పట్ల వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ , వనపర్తి డిఎస్పి జె వెంకటేశ్వరరావు, వనపర్తి పోలీసు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి**

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

నాటి రాచరిక పరిపాలన నుండి విముక్తి కల్పిస్తూ నేటి ప్రజాపాలనకు నాంది పలికిన శుభదినమనీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం, ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి హాజరయ్యారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంను తొలిసారి అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిరవేరుస్తు ముందుకు పోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ,ఏ ఎస్పీ రాందాస్ తేజావత్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్,మదనాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ ప్రశాంత్,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు

- **అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించడం జరిగింది. వనపర్తి జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ లోని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాల్సిన విషయం అని 1947 ఆగస్టు 15 భారతదేశం అంతా స్వతంత్రం వచ్చిన ఇంకా నిజాం పాలనలోనే ఎన్నో కిరాతకమైన దారుణాలను ఎదుర్కొన్నది దీనిని అరికట్టడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణకు నిజాం పాలన దినోత్సవం నుంచి విమోచనం సిద్ధించింది అని , నిజాం పరిపాలనలో తెలంగాణ స్త్రీలకు జరిగిన అవమానాలను ప్రజలు పడ్డ కష్టాలను గుర్తుచేస్తూ సెప్టెంబర్ 17 వివిధ పార్టీల్లో వాలవాల ప్రయోజనాల కోసం దీని యొక్క చరిత్రకు ఏవేవో పేర్లు పెడుతూ చరిత్రను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని సెప్టెంబర్ 17 అనేది తెలంగాణ విమోచన దినోత్సవం గా పరిగణించి తెలంగాణ విమోచన దినోత్సవం గా దీనిని అధికారకంగా నిర్వహించాలని కోరుతూ ముగించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, టౌన్ సెక్రెటరీ జ్ఞానేశ్వర్, బాబు, బంటీ, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రాచరిక పాలన అంతమై ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల యాదయ్య, ఖమ్మర్ మియా, బి కృష్ణ, దేవుజ్య నాయక్,చీర్ల జనార్దన్,రాగి వేణు,అక్తర్, వేనాచారి, నారాయణ,జానకి రాములు,మెంటపల్లి రాములు,జానంపేట నాగరాజు, అబ్దుల్లా, ఆసిఫ్, నందిమల్ల రాములు,చిట్టెమ్మ, విజయ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ జయంతిలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి గుడిలో పూజలు నిర్వహించడం జరిగింది. చిన్నారెడ్డిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నారెడ్డి వెండితో వివిధ నిర్మాణాలను చెక్కిన శ్రీకాంత్ స్వర్ణకారుని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి కృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మ చారి, రాంరెడ్డి, దాసరాజు భాస్కర్, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పరమర్శించిన జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

ఇటీవల బొడ్డుపల్లి పరశురాం కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ ప్రమాదవశాత్తు కాలుకు గాయమైంది. పరశురాం ఇంటికి వెళ్లి పరమర్శించి ఆరోగ్య విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ జన్మదిన వేడుకలు

టీ మీడియా సెప్టెంబర్ 17 పెద్ద దోర్నాల



దోర్నాల మండలంలోని శివసదనంలో. భారతీయ జనతా పార్టీ . మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ... భారతదేశాన్ని ప్రగతి బాటలో ప్రధానమంత్రి నడిపిస్తున్నారని అన్నారు. నిరుపేదలైన వారికి ప్రధానమంత్రి యోజన క్రింద పక్క నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా అదేవిధంగా గిరిజనులైన జన్మన్ ప్రోగ్రాం ద్వారా రోడ్లు నివాస గృహాలు మంచినీటి వసతి మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రధానమంత్రి మోడీ కి చాటి లేరన్నారు. 74 వ పుట్టినరోజు సందర్భంగా పెద్ద దోర్నాల శివసదనంలో. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు . బెడ్లు. రోగులకు పంపించేయడం జరిగింది. ప్రభుత్వ వైద్యులు. అరుణ్ కుమార్. డాక్టర్ లావణ్య. రోగులకు పంపిణీ చేసే కార్యక్రమం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు. మాట్లాడరు.బిజెపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు బిజెపి అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి. అంబటి అల్లు రెడ్డి. షేక్. సయ్యద్ కాసిం పీరా. తెలుగుదేశం నాయకులు. ఎస్కే . మాబు. కొప్పుల సుబ్బారెడ్డి. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్

- **మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

తెలంగాణ ప్రజల పోరాటం,త్యాగాల ఫలితమే నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనం . సెప్టెంబర్ 17ను జాతీయ సమైక్య దినంగా జరుపుకోవాలి.తెలంగాణ ఆత్మగౌరవం అస్థిత్వంతో పెట్టుకుంటే రాజకీయ సమాదే.తెలంగాణ ఆత్మ గౌరవం ఢిల్లీకి తాకట్టు.రాజీవ్ గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం? రాజీవ్ గాంధీ బ్రతికి ఉన్నా ఈ దుర్మార్గాన్ని సహించేవారు కాదేమో.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది అని దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో మరణించిన మాకు సానుభూతి ఉన్నదని అన్నారు.రాజీవ్ గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30ఏండ్లుగా గాంధీ భవన్ నందు విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని పి.సి.సి అధ్యక్షులు సమాధానం చెప్పాలి అని అన్నారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఇష్టం లేకనే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆవిష్కరణ రాలేదని అన్నారు.అంబేద్కర్ సచివాలయం,అమరవీరుల స్థూపం మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత కె.సి.ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్నికలు రావడంతో సాధ్యం కాలేదని ఇట్టి స్థలములో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సముచితంగా ఉండేదని అన్నారు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని సగౌరవంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, జాత్రు నాయక్,మాజీ జెడ్పీటీసీ చంద్ర శేఖర్ నాయక్, కౌన్సిలర్స్ బండారు. కృష్ణ, నాగన్న యాదవ్, కంచే.రవి,కో. అప్షన్ సభ్యులు ఉస్మాన్ మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మానాయక్,మహేశ్వర్ రెడ్డి.మాధవ్ రెడ్డి, దేవర్ల.నరసింహ,గోపాల్ పేట అధ్యక్షులు బి.బాలరాజు ,మాజీ ఎం.పి.పి సంద్య తిరుపతయ్య,చంద్ర శేఖర్ రాజేష్ గౌడ్,మతీన్,శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వ్యతిరేకి సీఎం

- **మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

టీ మీడియా,సెప్టెంబర్ 17, గోదావరిఖని ప్రతినిధి :

తెలంగాణ ద్రోహి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమని రాష్ట్ర రాజధానిలో సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేయాల్సి ఉండగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరైన విధానం కాదని రామగుండం మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆగ్రామ్ వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దుర్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ తల్లిని అవమానపరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని తెలంగాణ ప్రజలందరూ ఖండిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ సెంటిమెంట్తో పెట్టుకున్నోళ్ళు ఎవరు రాజకీయాలు బతికి బట్ట కట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ అదే స్థానంలో తెలంగాణ తల్లి దగ్గర అనే ఆవిష్కరణ చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో సచివాలయం నిర్మాణంతో పాటు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. హుస్సేన్ సాగర్ తెలంగాణ కోసం అమరవీరుల స్తూపం చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని క్యాబినెట్ తీర్మానం చేస్తే ఎన్నికలు కోడ్ కారణంగా ఏర్పాటు జరగలేదన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్ను తిరిగి సీఎం గా చేసేందుకు అందరం కంకణ భద్రం అవుతామని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

టీ మీడియా , సెప్టెంబర్ 17, ఎండపల్లి:

రాజారాం పల్లి గ్రామంలో మండల అధ్యక్షులు హన్మంతారావు ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ లు పంచిపెట్టారు ఈ సందర్భాన్ని ఉద్దేశించి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పరిపాలనను అంతమొందించాలని అప్పుడి ఉప ప్రధాని హోమ్ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ట్రింగ్ ఆపరేషన్ నిర్వహించి.నిజాం సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నిర్ణయించుకొని పోలో ఆపరేషన్ మొదలుపెట్టాడు.ఈ పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు,ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు. నిజాం నవాబ్ సెప్టెంబరు 17న,లొంగుబాటు ప్రకటన ఇచ్చారు. అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈ విమోచన దినోత్సవాన్ని మాజీ సీఎం కెసిఆర్ ఒక్కనాడు కూడ విమోచన దినోత్సవం వేడుకలు జరుపలేదని అధికారం పోయిన తరువాత వేడుకలు జరుపాలని అనడం విడ్డురంగా వుందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవం అనడం బాధాకరమని తెలంగాణ విమోచన దినోత్సవం అని ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భాజపా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రావు హనుమంతరావు, ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మంచికట్ల రవి, ఉపాధ్యక్షులు గంగాచలం, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కృష్ణపల్లి హనుమంతు,కార్యదర్శి కొదురుపాక అశోక్,మామిడిపెల్లి రమేష్,నాయకులు గాజుల శ్రీనివాస్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమం

- **నీలం మధు ముదిరాజ్**

టీ మీడియా, సెప్టెంబర్ 17 ,పటాన్చెరు:

నియోజకవర్గంలోనిచిట్కుల్ గ్రామపంచాయతీ ఆవరణలో గల గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఉత్సవాల్లో నాయకులు,అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజా పాలన నడుస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం, సమ న్యాయం ప్రధాన ఎజెండా గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. దొరల కబంధ హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించిన ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటూ, ఇందిరమ్మ పాలనను గుర్తుకు తీసుకువస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్న రేవంత్ ప్రభుత్వం ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి చేస్తూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణంతోపాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు రెండు లక్షల రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిన ఘనత రేవంత్ సర్కార్కు దక్కుతుందన్నారు. ప్రజా పాలనలో భాగంగా నూతన రేషన్ కార్డుల మంజూరు తో పాటు తెలంగాణలో ప్రతి కుటుంబానికి పూర్తి ఆరోగ్య వివరాలతో హెల్త్ కార్డులు మంజూరుచేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరీ, ఈవో కవిత , వి నారాయణ,వెంకటేశ్, మురళీ, పొట్టి నారాయణ రెడ్డి, సిహెచ్ వెంకటేష్,శ్రీను,గోపాల్, ఆశ వర్కర్లు, తదితరులు పాల

రాచరిక పాలన నుండి ప్రజాపాలన

• ఎస్సి కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రీతం

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

సెప్టెంబర్ 17, రాచరిక పాలన నుండి ప్రజాపాలన దిశగా రూపుదిద్దుకున్నదని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఇట్టి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ ఎన్. ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఐ.డి. ఓ.సి వనపర్తి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి వేదికను పంచుకొని జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం క్రింద ఇప్పటివరకు 3 విడతలలో 53,244 మంది రైతన్నలకు 423 కోట్ల 8 లక్షల రూపాయల రుణమాఫీ జరిగింది. పల్లెలు దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు అని మహాత్మాగాంధీ చెప్పినట్లు గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా గ్రామాలను, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజల ఆరోగ్యం పెంపుదలతో పాటు, స్వయం సమృద్ధి సాధించుటకు గాను, రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జిల్లాలో మంచి ఫలితాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు, అధికారులు పెద్ద ఎత్తున భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగిందిపాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశాం. అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని తెలిపారు. అమర వీరుల కుటుంబ సభ్యులకు శాలువా, పూల మాలతో సత్కరించారు. బాలభవన్, కే.జి.బి.వి విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నది. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాగణపతిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

టీ మీడియా,సెప్టెంబర్, 17,ఎండపల్లి :

మండలం రాజారాం పల్లి గ్రామంలోని ఆదర్శ యూత్ నిర్వహించిన వినాయకుణ్ణి మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి గణనాదుడి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బొజ్జ గణపయ్యా ఆశీర్వాదం అందరికి ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంఘ రమేష్,యూత్ సభ్యులు సామంతుల సాగర్, ఏదుల మణిదీప్, బొంత శ్రీనివాస్, నేరెళ్ల విగ్నేష్ ,కొత్తపెల్లి శశివర్ధన్, నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల చంద్రమౌళి, గెల్లు శ్రీనివాస్ యాదవ్ ,సోమిశెట్టి రమేష్, సంఘ, ఆకేష్ లు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

టీ మీడియా,సెప్టెంబర్ 17, గోదావరిఖని ప్రతినిధి:

గణేష్ విగ్రహ నిమర్జనం ఊరేగింపు కార్యక్రమంలో అడ్డగుంటపల్లి రామాంజనేయ బార్ వద్ద జరిగిన ఘర్షణలో గాంధీనగర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులు ఇందిరానగర్ కాలనీకి చెందిన వ్యక్తులపై దాడి చేసి గాయపరిచినందుకు, గాయపరిచినందుకు వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అందులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ వివరాలు వెల్లడించారు. వారి వ్యక్తిగత కక్షలను మనసులో పెట్టుకొని గాంధీనగర్ కు చెందిన మణికంత, అరుణ్, మరో ఇద్దరు వ్యక్తులు, కేసీఆర్ కాలనీకి చెందిన మహేందర్ అనే వ్యక్తితో కలిసి అడ్డగుంటపల్లిలోని రామాంజనేయ బార్ దగ్గర ఇందిరానగర్ కు చెందిన విష్ణు, మరో ఇద్దరి పైన దాడిచేసి గాయపరిచారు. వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు చేసినా తక్షణమే చట్టప్రకారం వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి చెత్త చెత్త వ్యతిరేక కార్యక్రమాలు చేసే వ్యక్తులపైన నిరంతర నిఘా కూడా కొనసాగుతుందని, వారికి కఠిన శిక్షలు పడేవిధంగా పనిచేస్తామని అందరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని సూచించారు.

ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

టీ మీడియా, సెప్టెంబర్ 17,ఎండపల్లి :

మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ. ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితమని, నిజాం నవాబుల నిరంకుశ పరిపాలనను తరిమి కొట్టిన ఘనత తెలంగాణ ప్రజలదని అప్పటి ఉప ప్రధాని, కేంద్ర హోమ్ శాఖ మంత్రి వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో సెప్టెంబర్ 17,1948 లొ విమోచన దినోత్సవం గా ఏర్పడిందని వారి అందరి త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు నగేష్,తిరుపతి,కిరణ్ ,రాజేందర్,స్వామి,చంద్రన్న,రవి, నాగేందర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

టీ మీడియా, సెప్టెంబర్ 17, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల గ్రామంలోని. వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞమహోత్సవం వేద పండితుల వేద మంత్రాలు ఉచ్చరణతో యజ్ఞం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ క్రమంలో వేద పండితులు పెద్ద దోర్నాల లోని శ్రీమద్విరాట్ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం భక్తులు ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు, మండల పరిసర ప్రాంత ప్రజలు విరివిగా పాల్గొన్నారు అనంతరం భక్తులకుతీర్థప్రసాదాలుఅందజేశారు ,పూజా కార్యక్రమములో ముత్తలూరి ఉమామహేశ్వరచారి దంపతులు, రంగోజీ నాగాచారి దంపతులు, కమిటీ సభ్యులు, ముత్తలూరి, శివశంకరాచారి గురిజెపల్లి శ్రీనివాసాచారి శీలవంతుల బ్రహ్మం బొద్దోజు, నాగేశ్వరాచారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

టీ మీడియా,సెప్టెంబర్ 17, పెద్ద దోర్నాల :

దోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఏ ఎన్ ఎం నాగలక్ష్మి . మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు పలు సూచనలు, సలహాలు విద్యార్థులతో పాటుగా కళాశాల సిబ్బందికి తెలియజేశారు. ప్రతిరోజు సక్రమంగా హ్యాండ్ వాష్ చేసుకోవాలని మరియు హ్యాండ్ వాష్ పద్ధతుల గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ . సావిత్రి .చేత విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే. విజయబాబు, డాక్టర్. ఎన్. శ్రీనివాసాచార్యులు ,ఎస్ కే. అక్రమ్ మరియు అతిథి అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

టీ మీడియా,సెప్టెంబర్ 17, గోదావరిఖని ప్రతినిధి:

ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఆర్ఐ దామోదర్, ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థి మృతి

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ప్రవేట్ పాఠశాలలో గద్వాల్ తాటికొండ గ్రామానికి చెందిన వీరన్న కుమారుడు విద్యార్థి విశాల్ మృతి చెందారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, విద్యార్థి సంఘ నాయకులతో కలసి పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించారు. పాఠశాల వెనుక భాగంలో హాస్టల్ ని యాజమాన్యం నడుపుతూ హాస్టల్ భాగం అంత చెరువు కు (యఫ్ టీ ల్) బఫర్ జోన్ పరిధిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఒక విద్యార్థి ప్రాణాన్ని బలి కొన్న యాజమాన్య, అధికారుల నిర్లక్ష్యం వారి పనితీరుకు నిదర్శనం. విద్యావ్యవస్థలో రెగ్యులర్ అధికారులు లేక పర్యవేక్షణ లోప%శీ% జరుగుతుందని (యఫ్. యస్. ఎ) అధికారులతో ప్రభుత్వాలు కాలయాపన చేయ్యడం వల్ల పర్యవేక్షణ లోపం జరుగుతుంది. ఇప్పటికైన అధికారులు, ప్రభుత్వం స్పందించి పాఠశాల యాజమాన్యం పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో దయానంద్, పిడియస్యూ గణేష్, వెంకటేష్, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ భరత్, టీ.జి.వి. పి. రవి, యమ్ ఆర్ పి యస్ చెన్న కేశవులు,యమ్ యస్ యఫ్ పరుశరామ్ విద్యార్థి సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతహి సేవ కార్యక్రమం

టీ మీడియా, సెప్టెంబర్ 17,పెద్దదోర్నాల :

పెద్ద దోర్నాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగార్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.డి.ఓ. ఎం. నాసర్ రెడ్డి. మాట్లాడుతూ. ఈ ర్యాలీలో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని. ప్లాస్టిక్ వాడొద్దని. చెట్లు ప్రగతికి మెట్లని. ఒక్కటే మాట పరిశుభ్రత బాట అని. ప్రకృతిని మనము ప్రేమిస్తే ప్రకృతి మనలను ప్రేమిస్తుందని. చెత్త వేయకు పాపము చేయకు అని. ఆరోగ్యం మన అందరి బాధ్యత అని. ఇంటింటా మరుగుదొడ్డి ఊరంతా ఆరోగ్యం అని. నీటిని పొదుపుగా వాడు నీటి కొరత నివారించు అని నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో . పంచాయతీ కార్యదర్శి . మోహన్ రావు. మరియు సచివాలయ సిబ్బంది . తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బట్టు. సుధాకర్ రెడ్డి. కొప్పుల. సుబ్బారెడ్డి. బిజెపి నాయకులు తంగిరాల సీతారెడ్డి. దొడ్డ శేషాద్రి. ఈదర మల్లయ్య. చంటి. గాలి . తాతిరెడ్డి. నాగేళ్ల సత్యనారాయణ.. ఎస్ కే .మంజూరు . కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్. పాఠశాల ఉపాధ్యాయు డు. నారాయణరెడ్డి. తదితరులు పాల్గొనడం జరిగినది.

నులి పురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

టీ మీడియా, సెప్టెంబర్ 17, మహానంది:

నులి పురుగుల నివారణతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో పాటు, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందని తిమ్మాపురం ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ ఈఓ హుస్సేన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం, మహానంది గ్రామాల్లో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకటి నుంచి 19 సంవత్సరాలు లోపు విద్యార్థులందరు ఆల్ బెండజోల్ మాత్రలను వేసుకోవాలని సూచించారు. నులిపురుగులు వృద్ధి కాకుండా, వాటి నివారణ కోసం, ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనం తినే ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారి 2 నారాయణ, హెడ్ మాస్టర్లు శ్రీకాంత్,అంబమ్మ, పి హెచ్ ఎన్ అమినాబి, ఏఎన్ఎంలు హేమలత, భార్గవి, అరుణ,ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యాటక శాఖ అధికారిగా నియమితులైన కల్వరాల నరసింహ

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

పర్యాటక శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా సన్మానం చేసిన కల్వరాల గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు. అను చదువుకున్న పాఠశాలలో తనకి చదువు చెప్పిన గురువులు సన్మానించడం నాకు చాలా సంతోషకరంగా ఉంది అని కల్వరాల నరసింహ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారిగా నియమితులైన సందర్భంగా కల్వరాల గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజ వర్ధన్ చారీ,అల్పూర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం నేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి గౌరవం రావడానికి నాకు అండగా ఉన్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఎల్లవేళల రుణపడి ఉంటాను అన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లెల

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూరో :

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారతదేశం లో విలీనం కావడం జరిగింది. రాచరిక పాలనా నుండి ప్రజా పాలనా ప్రారంభమైనది అని తెలియచేశారు. దాన్ని గుర్తుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రజా పాలనా దినోత్సవం కార్యక్రమాన్ని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీ లు అమలు చేస్తుంది అని తెలియచేశారు. చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు స్వచ్ఛత హీ సేవా -2024 కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. చిన్నారెడ్డి , ఎమ్మెల్యేలు నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు, నాయకులు నందిమల్ల యాదయ్య, బి కృష్ణ, చీర్ల జనార్దన్, దాసరాజు భాస్కర్, గడ్డం వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డ్ గ్రహీతకు గ్రామస్తుల పౌరసన్మానం

టీ మీడియా, సెప్టెంబర్ 17, వనపర్తి బ్యూటీ :

రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టర్ గా అవార్డ్ ను అందుకున్న తాటిపాముల గ్రామస్తుడు పలుస శంకర్ గౌడ్ ను గ్రామ ప్రజలు ఘనంగా పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ ను ఊరేగింపుగా గ్రామ రామాలయం దగ్గరికి ఆహ్వానించి పూజా కార్యక్రమం నిర్వహించి శాలువా పూలమాలలతో సత్కరించారు. శంకర్ గౌడ్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డ్ రావడం తమందరికి గర్వకారణంగా ఉందని ఆయనను కొనియాడారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు గతంలో గ్రామ సర్పంచులుగా ఎన్నికై ఊరు అభివృద్ధికి ఎంతో సేవ చేశారని వివరించారు. ఆ కోవలోనే శంకర్ గౌడ్ కూడా అటు విధి నిర్వహణలో గ్రామ అభివృద్ధిలోను ఇతోధికంగా పాలుపంచుకున్నారని అన్నారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,డిసీఈబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్,జిహెచ్ఎం ల జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి,కవి జనజ్వాల గ్రామ మాజీ సర్పంచులు,మాజీ ఎంపి టిసి లు వివిధ పార్టీల నాయకులు, గ్రామపెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

విశ్వకర్మ దినోత్సవం పూజలు

టీ మీడియా,సెప్టెంబర్ 17, పటాన్చెరు:

నియోజకవర్గం. గుమ్మడిదల మండలంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్ బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, విశ్వకర్మ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ చారి రవీందర్ చారి ఆంజనేయం చారి రమేష్ చారి నరసింహ చారి విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

టీ మీడియా,సెప్టెంబర్ 17, ఎండపల్లి :

మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయా%ఎ%ల్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ రవికాంత్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవాణ్ణి పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగం ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఆర్ఓ కె రవికాంత్ డిప్యుటీ తహసీల్దార్ అనిల్ కుమార్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ టీ అన్వేష్, జూనియర్ అసిస్టెంట్,మహేష్ జూనియర్ అసిస్టెంట్,సుమలత, రికార్డ్ ,అసిస్టెంట్,అనసూర్య రికార్డ్ ,అసిస్టెంట్,స్వాతి, విఆర్ఎ లు దేవి విక్కి,కనకయ్య రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఎస్సై ని కలిసిన టి డి పి నాయకులు

టీ మీడియా, సెప్టెంబర్ 17, పెద్ద దోర్నాల :

దోర్నాల నూతన ఎస్సై వెలగా మహేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలదండలతో శాలువాలతో, ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసిన పెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దోడ్డ శేషాద్రి ఒంగోలు పార్లమెంట్ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య ఒంగోలు పార్లమెంట్ యస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చంటి మండల యస్సీ సెల్ అధ్యక్షుడు కటికల దానం నాయకులు గాలి తాతిరెడ్డి కాకర్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ సందర్భంగా సన్మానం

టీ మీడియా, సెప్టెంబర్ 17, రామకృష్ణాపూర్:

రామకృష్ణాపూర్ భగత్ సింగ్ నగర్ కి చెందిన ఆకుల రాజన్న ఆర్కే5 గని సింగరేణిలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన సందర్భంగా స్నేహ గణేష్ కమిటీ సభ్యులు మంగళవారం రాజన్నను ఘనంగా శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, నరసయ్య, లింగయ్య, రాజశేఖర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీకాంత్, రంగు కిషోర్, రమేష్,సంతోష్,ఆకాష్,అజయ్ లు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి -ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

టీ మీడియా,సెప్టెంబర్ 17, పటాన్చెరు :

మండల పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, పల్లకి సేవ, రథోత్సవాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, పాండు, నరసింహారెడ్డి, రాజు.హరి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో శశిధర్, స్థానిక నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి.....

ముగిసిన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. గతపతి బప్పా మోరియా నినాదాలతో హుస్సేన్‌సాగర్ పరిసరాలు మారుమ్రోగాయి. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. శిల్పి చిన్న స్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణేషుడిని అలంకరించారు. 11 రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హెూర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. కాగా, గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ప